RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

సోమవారం 31 ఆగస్టు 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 358 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## ప్రశాంతంగా నీట్ పీజీ పరీక్ష



- ఆ ఒక్క చోట మాత్రం పోస్ట్ పోన్
- రాజస్థాన్‌లో పరీక్షకు విద్యుత్ అంతరాయం
- సుమారు 2.73 లక్షలకు పైగా అభ్యర్థులు హాజరు
- కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహించిన పరీక్ష
- 2 కేంద్రాల్లో నిలిచిన పరీక్ష- అభ్యర్థుల ఆందోళన



### భారత్- ఉజ్బెకిస్థాన్
## ట్రేడ్ డీల్

- యురేనియం సరఫరా, యూపీఐ చెల్లింపులకు ఒప్పందాలు
- 5 బిలియన్ డాలర్ల వాణిజ్యమే లక్ష్యం!
- భారత్- ఉజ్బెకిస్థాన్ మధ్య సంబంధాలు మరింత బలోపేతం
- 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 5 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యం
- భారత్‌కు యురేనియం సరఫరా, ఉజ్బెకిస్థాన్‌లో యూపీఐ చెల్లింపులకు ఒప్పందాలు

## మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్



- అసెంబ్లీ మొదలయ్యేలోపు మార్పులు చేర్పులు!
- రాష్ట్ర కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు
- మంత్రుల శాఖలను మార్చే పనిలో సీఎం, పీసీసీ వర్గాలు
- సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచనలో కాంగ్రెస్ వర్గాలు
- ప్రస్తుత కేబినెట్‌లో ఒకరిద్దరు మంత్రులకు ఉద్వాసన పలికే అవకాశం ఉందని ప్రచారం
- స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను మంత్రి మండలిలోకి తీసుకునేట్లు అయితే స్పీకర్ కుర్చీ ఖాళీ కానుంది
- ఆ స్థానాన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు అప్పగించే అవకాశం

**హైదరాబాద్**

రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైందా? అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యేలోపే మంత్రి మండలి విస్తరణ, ప్రక్షాళనకు సీఎం సిద్ధమవుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గడిచిన నాలుగైదు రోజులుగా రేవంత్ రెడ్డి తన జట్టులో మార్పులు, చేర్పులపై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలు, సామాజిక సమీకరణాలను ఇందుకు ప్రాతిపదికగా తీసుకుంటున్నట్లు సమాచారం. రాష్ట్ర కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. వారం, పది రోజుల్లో మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో విస్తృత చర్చ నడుస్తోంది. మంత్రి కొండా సురేఖపై చర్యలు తీసుకునే విషయంలో కొనసాగుతున్న జాప్యం, సీడబ్ల్యూసీ సమావేశం సమయంలో సీఎం రేవంత్ రెడ్డి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా భేటీ కావడం ఇందుకు బలాన్ని చేకూరుస్తున్నాయి. - మిగతా3లో

## సహాయక చర్యలు ముమ్మరం

- నేపాల్ ఆకస్మిక వరదలు
- రంగంలోకి దిగిన భారత రెస్క్యూ బృందాలు
- 788కు చేరిన మృతులు.. మొత్తంగా 2,500 మందికి పైగా గల్లంతు
- కొనసాగుతున్న సహాయక చర్యలు





## డ్రగ్స్ రహిత దేశమే లక్ష్యం

- దేశ యువతుల కలలు భూమిని దాటి అంతరిక్షంలోకి దూసుకుపోతున్నాయ్
- పీఎం స్వనిధి లబ్దిదారుల్లో 46 శాతం మంది మహిళలే ఉన్నారు
- దేశ యువతులు కలలు భూమిని దాటి స్పేస్‌లోకి దూసుకెళ్తున్నాయి
- విదేశాల్లోనూ త్రివర్ణపతాకం రెపరెపలాడింది
- మన్ కీ బాత్ ప్రసంగంలో మోదీ వెల్లడి



### తెలంగాణలో 42 రైల్వే స్టేషన్ల
## అభివృద్ధి



- వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు
- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషషన్‌లు ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్టు వెల్లడి
- ప్రయాణికుల సౌకర్యార్థం క్యాంటీన్, ఎస్కలేటర్, 2 లిఫ్టులు, దివ్యాంగులకు ఆధునిక వసతులు
- ఆధునికీకరణ పనులు పూర్తైన తరువాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు

**హైదరాబాద్**

రూ.27 కోట్లతో వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను చేపట్టారు. ఈ అభివృద్ధి పనులను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రూ.27 కోట్లతో - మిగతా3లో



### రాజ్యాంగ నిర్మాతలు
## ఆశించింది అదే!

- ప్రముఖ న్యాయకోవిదులను సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించకపోవడం విచారకరం
- సుప్రీంకోర్టులో జడ్జీల నియామకాలపై న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ కీలక వ్యాఖ్యలు
- ప్రముఖ న్యాయకోవిదులను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని సూచన

## ఇక క్రాస్ వాల్యుయేషన్!

- 1 నుంచి 10వ తరగతి పరీక్షల మూల్యాంకనంలో కీలక మార్పులు..
- రాష్ట్ర తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్షల మూల్యాంకన విధానంలో కీలక మార్పు
- జవాబు పత్రాలను ఇకపై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కాకుండా ఇతర స్కూళ్ల టీచర్లతో క్రాస్ వాల్యుయేషన్ చేయించనున్నారు..
- మండల కేంద్రాల్లో ప్రత్యేక వాల్యుయేషన్ సెంటర్లు

**హైదరాబాద్**

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత కచ్చితంగా అంచనా వేసేందుకు రాష్ట్ర విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షల మూల్యాంకనంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు విద్యార్థుల ప్రతిభను నిష్పక్షపాతంగా అంచనా వేయడమే లక్ష్యంగా కొత్త విధానాన్ని అమలు చేయనున్నారు. ఇకపై ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 9వ తరగతి విద్యార్థుల -1, -2 పరీక్షల జవాబు పత్రాలతో పాటు - మిగతా3లో

## రష్యా ఆయిల్ రిఫైనరీపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి

- పనులు తిరిగి ప్రారంభం అవ్వాల్సి ఉండగానే అటాక్?!
- గతంలో ఇదే కర్మాగారాన్ని కీవ్ తీవ్రంగా దెబ్బతీయడంతో తిరిగి పునరుద్ధరించిన రష్యా
- కీవ్‌పై రష్యా దాడి చేయడంతో పేలుడు పదార్థాలు నిల్వ ఉంచిన గిడ్డంగిలో అగ్నిప్రమాదం
- ఇప్పటివరకు 38మంది మృతి



## శుభ కోటే గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్


Shubha Khote
Khote at ITA Awards 2010

స్వర్గస్తులు శుభ బల్సా వార్ పూర్వపు పేరు కోటే ఈరోజు శుభ కోటే గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 1937 ఒక భారతీయ చలన చిత్ర మరియు టెలివిజన్ నటి ఈమె అనేక హిందీ మరియు కొన్ని మరాఠీ భోజ్పురి భాష చిత్రాలలో నటించారు ఈమె స్విమ్మింగ్ మరియు సైక్లింగ్లో మాజీ మహిళల జాతీయ ఛాంపియన్షిప్ కూడా పుట్టింది 30 ఆగస్టు 1937 వయస్సు 88 సంవత్సరములు బొంబాయి మహారాష్ట్ర భారతదేశం వృత్తి నటి దీనికి ప్రసిద్ధి చెందింది సినిమా మరియు థియేటర్ జీవిత భాగస్వామి డీఎం బల్సవర్ వివాహం 1960 మరణము 2024 సంతానము ఇద్దరు భావన బన్సావర్ తో సహా కుటుంబం దుర్గా కోటే అత్త విజ్జు కోటే సోదరుడు ప్రారంభ జీవితం మరియు విద్య శుభ కోటే ఒక మరాఠీ కొంకని కుటుంబంలో జన్మించినారు ఆమె తండ్రి ప్రముఖ మరాఠీ నాటక రంగ వ్యక్తి నందు కోటి తల్లి కర్ణాటకలోని మంగళూరుకు చెందిన ఒక కొంకని మహిళ నటుడు విజు కోటే ఆమె తమ్ముడు నటి దుర్గ కోటే శుభ తండ్రి సోదరుడి భార్య శుభ మేనమామ నయంపల్లి కూడా ఒక నటుడు శుభ కోటి చారని రోడ్ లోని సెయింట్ థెరిసా ఉన్నత పాఠశాలలో మరియు గాంధీలోని సెయింట్ కొలంబ పాఠశాలలో చదువుకున్నారు బాలికగా ఉన్నప్పుడు ఆమె జీవిత మరియు సైకిల్ రాణించారు చాలా తక్కువ మంది మహిళలు మాత్రమే అలాంటి క్రీడలలోకి అడుగుపెట్టి కాలంలో ఆమె 1952 నుండి 1955 వరకు వరుసగా మూడు సంవత్సరాల పాటు ఈత మరియు సైక్లింగ్లు మహిళల జాతీయ ఛాంపియన్షిప్ గా నిలిచారు పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత ఆమె బొంబాయిలోని విల్సన్ కళాశాల నుండి ఆంగ్ల సాహిత్యంలో పట్టభద్రులు అయ్యారు శుభ తన తల్లిలాగే మంగళూరుకు చెందిన డిఎం బన్సవార్ ను వివాహం చేసుకోంది అతను ఒక ప్రముఖ భారతీయ కార్పొరేట్ సంస్థ అయినా నోసిల్లో మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ గా పని చేశాడు ఆమె నిర్మించి దర్శకత్వం వహించిన మరాఠీ చిత్రం 1968 లో అతను ఒక అతిథి పాత్రలో కనిపించినాడు వారి కుమార్తె భావన బన్సా వారు కూడా ఒక టీవీ నటి కెరీర్ ఆమె నాలుగు సంవత్సరాల వయసులో బాలఘటిగా రంగస్థలం ప్రవేశం చేసింది నాలుగు మరియు సీమ 1955 చిత్రంలో పుట్లి పాత్రలో శని రంగ ప్రవేశం చేసింది ఆమె సైక్లింగ్లో నైపుణ్యం ఆమెకు విస్తృత గుర్తింపును తెచ్చిపెట్టింది మరియు సీమ చిత్ర బృందం ఆమెను ఎంపిక చేయడానికి దారితీసింది అప్పటినుండి ఆమె అనేక హిందీ మరియు మరాఠీ చిత్రాలు రంగస్థల ప్రదర్శనలు మరియు టీవీ సీరియల్స్ లో నటించింది ఆమె ఎక్కువగా మహమూద్ సరసన నటించింది ఈరోజు శుభ కోటే గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య పూర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి అలుపెరుగని కర్నాటి అందరి సేవకుడు

## అమీర్ పేట బోనాల వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కే ఎల్ ఆర్

అమీర్‌పేట్‌లో గుండమోని అంజయ్య నూతన గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కిచ్చన్న



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం ఆగస్టు30** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) మాట్లాడుతూ...మన తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన బోనాల పండుగ ప్రజల ఐక్యత,సోదరభావానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే,మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్న లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) అన్నారు.ఆదివారం గంగారం, హర్షగూడ గ్రామాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో కేఎల్ఆర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తూ బోనం సమర్పించడం తెలంగాణ ప్రజల విశిష్టమైన ఆచారమన్నారు.కుటుంబ సభ్యుల ఆరోగ్యం,సుఖసంతోషాలు,పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తూ ఈ పండుగను ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు.బోనాల పండుగ కేవలం ఆధ్యాత్మిక విశ్వాసానికి మాత్రమే పరిమితం కాదని,తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు,ఐక్యత,సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.మన సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆనందం,ఆరోగ్యం,ఐశ్వర్యం వెల్లివిరియాలని,తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో,ఆనందోత్సాహాలతో,శాంతియుతంగా,సురక్షితంగా జరుపుకోవాలని కోరుతూ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.గంగారం గ్రామంలో సర్పంచ్ దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో,హర్షగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బోనాల కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం అమీర్‌పేట్‌లో గుండమోని అంజయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమానికి కేఎల్ఆర్ వధూవరులను ఆశీర్వదించారు.అమీర్‌పేట్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ తల్లిదండ్రులను పరామర్శించారు.కందుకూరు మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన కేఎల్ఆర్, అనంతరం ఓ వెంచర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.శంషాబాద్‌లో శశికాంత్ రెడ్డి బంధువుల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అంతకుముందు హర్షగూడ గ్రామంలో జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను కేఎల్ఆర్ పరిశీలించారు.ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లా ప్రగాఢ విశ్వ సుందరమ్మ గారి వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి నటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గీయ తల్లా ప్రగాఢ విశ్వసుందరమ్మ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము, 6 మార్చ్ 1899 రోజున మరణం 30 ఆగస్టు 1949 ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు తెలుగు రచయిత్రి జననము, 6 మార్చ్ 1899 పశ్చిమగోదావరి జిల్లా భీమవరం తాలూకాలోని ఉండి గ్రామంలో జన్మించినారు మరణం 30 ఆగస్టు 1949 స్వాతంత్ర సమరయోధురాలు తెలుగు రచయిత్రి భర్త నరసింహ శర్మ మల్లవరపు శ్రీరాములు తండ్రి సీతమ్మ తల్లి జీవిత చరిత్ర బాల్య వివాహం, 6 మార్చ్ 1899 రోజున పశ్చిమగోదావరి జిల్లా భీమవరం తాలూకాలోని హుండీ గ్రామంలో మల్లవరపు శ్రీరాములు సీతమ్మ దంపతులకు జన్మించింది ఈమెకు 9వ ఏట తల్లాప్రగడ నరసింహశాస్త్రితో వివాహం జరిగింది పండితులైన తన తండ్రి వద్దనే ఉండి ఉభయ భాష ప్రవీణ సాహిత్య శిరోమణి పరీక్షలు చదివింది 16 సంవత్సరాల వయసులోనే భర్త దగ్గరకు కాకినాడ వచ్చింది ఆ కాలంలో పశుమశాస్త్రి పిఠాపురం రాజు వారు నడిపే అనాథ శరణాలయానికి సూపరిండెంట్ గా ఉన్నారు కాంగ్రెస్ ఉద్యమంలోని 1929లో దంపతులిద్దరూ రాజకీయాల వైపు ఆకర్షితులై విజయవాడలో జరిగిన కాంగ్రెస్ సమావేశాలకు హాజరయ్యారు ఆ తర్వాత శాసన ఉల్లంఘన విదేశీ వస్త్ర దహనాలు వస్తు బహిష్కరణ వంటి కార్యక్రమాలలో పాల్గొన్నారు 1921లో అహ్మదాబాద్ కాంగ్రెస్కు వెళ్లి అక్కడ సబర్మతి ఆశ్రమానికి వెళ్లి గాంధీజీని దర్శించుకున్నారు తిరిగివచ్చిన వెంబట వారు ఎరువురు స్థిరపడి ఒకచోట కార్యక్రమాలు నిర్వహించాలని రాజమండ్రి గోదావరి తీరాన ఆనంద నిఖితల ఆశ్రమం 1923లో స్థాపించినారు అస్పృశ్యత నివారణ స్త్రీ జనాబిధయం నూలు వడకడం ఖాదీనియడం అనాథలను ఆదరించడం వంటి కార్యక్రమాలు ఈ ఆశ్రమం ద్వారా పొందారు ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని చురుకుగా పాల్గొని శాసన అధికారులు చేసి బహిరంగంగా విదేశీ వస్తు దుకాణాల వద్ద పికటింగులు చేసి 1930లో జైలుకు వెళ్లి ఆరు నెలలు శిక్షను అనుభవించారు 1932లో శాసన ఉల్లంఘనం రెండవ ఘట్టం సమయంలో ప్రభుత్వం దా మన నీతిని అవలంబించింది సభలు సమావేశాలను నిషేధించింది ఆజ్ఞల్ని ఉల్లంఘించి తినాలిలో మండల కాంగ్రెస్ సభను జరిపారు మరో ఆరు నెలలు జైలు శిక్షను రాయవెల్లూరులో అనుభవించారు 1942లో క్విట్ ఇండియా ఉద్యమం సమయంలో ప్రభుత్వం ఆనందా నికేతనాశ్రయాన్ని స్వాధీనపరచుకుంది జాతీయ ఉద్యమ కాలంలో జైలులో ఉన్న స్త్రీలందరూ సీతాలే అని జైలు జీవితాన్ని వర్ణించిన కవయిత్రి తల్లాప్రగడ విశ్వసుందరమ్మ రచన రంగం 1920 నుండి 1949 మధ్యకాలంలో ఆమె రాసిన 125 పద్యాలను ఆమె మరల అనంతరం 1973లో ఆమె సోదరుడు కవిత ప్రథంభం అని పేరిట ఒక సంపుటిగా ప్రచురించారు ఈమె అభివృద్ధిగా పేరు పొందారు వైతాళికులు సంకరణంలో ఏమి కవితలు చోటు చేసుకున్నారు మరణము 30 ఆగస్టు 1949 రోజున స్వర్గస్తులైనారు ఈరోజు తల్లాప్రగడ విశ్వసుందరమ్మ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య పూర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

## స్వర్గస్తులు యువ నాయకుడు భరత్ కుమార్ ఈరోజు ఉదయం మరణించాడని తెలిసి దిబ్భాంతి వ్యక్తపరుస్తూ సంతాపం ప్రకటిస్తూ మీ తాత కర్నాటి




ఈరోజు ఉదయం స్వర్గస్తులు యువ నాయకుడు ఉప్పుగడ్డ తాండ వాస్తవ్యుడు నన్ను తాత అని మనస్సు పూర్తిగా పలకరించే నా మనుమడు భరత్ కుమార్ మరణించాడని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపరుస్తూ నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ మీ తాత కర్నాటి మనోహర్ మహేశ్వరం భరత్ కుమార్ మీయొక్క బంగారు జీవితం చూడకుండానే భగవంతుడు ఈరోజు నిన్ను మా నుండి కానరాని లోకాలకు తీసుకువెళ్లినందుకు ఆవేదన వ్యక్త పరుస్తూ మరణ వార్త విని మతి చలించిపోయింది అని చెప్పడానికి మాటలు రావడం లేదు ఎందుకనగా నేను సుమారు 40 సంవత్సర క్రితం ఉప్పుగడ్డ తాండాలో 11 ఎకరముల భూమిని కొనుగోలు చేసి ఆ యొక్క ఉప్పు గడ్డ తండాలో నేను వ్యవసాయం చేయడం జరిగింది అక్కడ వరి పండించేవాడిని మరియు నాలుగు ఎకరములు పందిరితో తోట వేసి అందులో రకరకాల వాణిజ్య పంటలు పండించే వాడిని ముఖ్యంగా దొండకాయలు పండించేవాడని సొరకాయలు పండించే వాడిని బీరకాయలు పండించేవాడిని అప్పుడు నేను ఆ తోట వద్ద 24/7 అక్కడినే ఉండేవాడిని మరియు భరత్ కుమార్ వాళ్ళ తల్లిగారు లలిత నన్ను మామయ్య అని మనస్సు పూర్తిగా పలకరిస్తూ నాకు రొట్టె ఇచ్చి అందులో మామిడికాయ కారంతో తినేవాడని ఆనాటి పాత జ్ఞాపకాలు ఇప్పుడు గుర్తు చేసుకుని చాలా బాధిస్తున్నాను కన్నీటి ధారలతో భరత్ కుమార్ కు కర్నాటి మనోహర్ వీడ్కోలు పలుకుతూ భరత్ నీవు ఏ లోకంలో ఉన్న ఆ భగవంతుడు నీ ఆత్మను శాంతించాలని కోరుకుంటూ ఇంత చిన్న వయసులో బంగారు భవిష్యత్తు ఉన్న మీ వయస్సు భగవంతుడు చూసి జీర్ణించుకోలేక ఈరోజు భగవంతుని వడిలో తీసుకువెళ్లినందుకు ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ భరత్ కుమార్ గారిని స్వర్గ లోకంలోకి తీసుకుపోవాలని కోరుకుంటూ ఆ భగవంతుని వేడుకుంటూ మరొక్కసారి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ భగవంతునికి ప్రార్థిస్తూ దేవుడా మా భరత్ కుమార్ ఏ లోకంలో ఉన్న వారిఆత్మ శాంతించాలని కోరుకుంటూ మీ తాత కర్నాటి మనోహర్ మరియు మీ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఆత్మస్థైర్యాన్నిచ్చి ముందుకు నడిపించాలని కోరుకుంటూ మీ తాత కర్నాటి మనోహర్ మహేశ్వరం , ఓం శాంతి, ఓం శాంతి, ఓం శాంతి, స్వర్గ లోక ప్రాప్తిరస్తు

## అనాథ పిల్లలకు రూ.4 వేల చేయూత పింఛను ఇవ్వాలి

లి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చరణ్‌తేజ



**మహన్ న్యూస్, దుబ్బాక,ఆగస్టు 30:** రాష్ట్రంలో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలకు 'చేయూత' పథకం కింద నెలకు రూ.4,000 పింఛను మంజూరు చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ ఇస్తారీగల్ల చరణ్ తేజ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా తల్లిగానీ, తండ్రిగానీ లేదా ఇద్దరినీ కోల్పోయి అనాథలు (ఫుల్ ఆర్ఫన్, సెమీ ఆర్ఫన్)గా మారిన అనేకమంది బాలురు, బాలికలు బంధువుల ఇళ్లలో, హాస్టళ్లలో, చివరకు వీధుల పాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పిల్లల జీవనోపాధి, పాఠశాల చదువుల ఖర్చులను ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలని కోరారు. అనాథల సంక్షేమాన్ని విస్మరించడం విచారకరమని, తక్షణమే 'చేయూత' పింఛను నిబంధనలను సవరించి అనాథ కోటాను చేర్చాలని, అర్హులైన ప్రతి అనాథ చిన్నారికి రూ.4,000 చొప్పున ఆర్థిక భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మృతురాలి కుటుంబానికి అఖిల రాజ్ పౌండేషన్ 50 కిలోల బియ్యం అందజేత



**మహాన్ న్యూస్,దుబ్బాక, ఆగస్టు 30:** దుబ్బాక మండల పరిధిలోని పెద్దచీకోడు గ్రామానికి చెందిన పున్న అంజవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో అఖిల రాజ్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కూకట్‌పల్లి ఎస్ఐ తౌడా సత్యనారాయణ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తామని తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడమే ఫౌండేషన్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల రాజ్ ఫౌండేషన్ ప్రతినిధులు ఇనుప రవి,కంకణాల చంద్రం,ఎల్లం, షరీఫ్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులు ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి...




ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్ ఇంచార్జ్ నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండల వంట గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని, సిలిండర్ డెలివరీ ఇళ్లవద్దనే స్వీకరించాలని కంచికచర్ల శ్రీ రాజ్యలక్ష్మి దేవి గ్యాస్ ఏజెన్సీ అధినేత పి. శైలజ సూచించారు. గ్యాస్ సిలిండర్‌ను బుక్ చేసుకున్న అనంతరం డెలివరీ సమయంలో వచ్చే ఓటీపీని ధృవీకరించిన తర్వాతే సిలిండర్‌ను వినియోగదారుల ఇళ్లవద్దే అందజేయడం జరుగుతుందన్నారు. సిలిండర్ల కోసం కంపెనీ వద్దకు రావద్దని సూచించారు. సిలిండర్‌ను అందుకునే సమయంలో తగిన తూకం ఉందో లేదో వినియోగదారులు తప్పనిసరిగా పరిశీలించుకోవాలని తెలిపారు. అలాగే సిలిండర్, రెగ్యులేటర్, పైప్ వద్ద గ్యాస్ లీకేజీలు ఉన్నాయా లేదా తనిఖీ చేసుకోవాలని సూచించారు. లీకేజీ గుర్తించినట్లయితే వెంటనే గ్యాస్ ఏజెన్సీకి సమాచారం అందించి సమస్యను సరిచేయించుకోవాలన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సురక్ష ట్యూబును మార్చుకొని సురక్షితంగా ఉండాలన్నారు. గ్యాస్ వినియోగంలో భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, గ్యాస్ కు సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తినా 9494156699 కు తెలియచేయాలని పి. శైలజ విజ్ఞప్తి చేశారు.

## మహారాష్ట్ర లోని శంభాజీ నగర్ భద్ర హనుమాన్, బుల్టాన చక్రధర్ స్వామి ఆలయాల్లో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు ప్రత్యేక పూజలు...




**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :30-8-2026 ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్ ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు ఈ రోజు భద్ర హనుమాన్ స్వామి మరియు బుల్టాన చక్రధర్ స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. అక్కడి ఆశ్రమాన్ని సందర్శించి భోజనం చేయడం జరిగింది

మహాన్ న్యూస్

# మాధవ్ శ్రీహరి అనే గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గీయ మాధవ్ శ్రీహరి అనే గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 29 ఆగస్టు 1880 రోజున మరణము 26 జనవరి 1968 విద్యావేత్త స్వాతంత్ర సమరయోధులు రాజనీతిజ్ఞుడు ఆధునిక సంస్కృతిక కవి రాజకీయ నాయకుడు ఆయన లుక్ నాయక్ బాపూజీ అనే బిరుదు ఉంది ఆయన కాంగ్రెస్ నేషనిస్ట్ పార్టీ వ్యవస్థాపకు కుల లో ఒకడు తిలక్ అడుగుజాడల్లో నడిచిన లోకమాన్య తిలక్ ప్రముఖ శిష్యులైన ఎన్ సి కీల్కర్ కాకా సాహెబ్ ఖాదిల్కర్ గంగాధర్ దేశ్ పాండే డాక్టర్ బి.ఎస్ ముంజి అభ్యేంకర్ టిబి పురం జావే వామన్ మలహర్ జ్యూసీలలో ఆయన మొదటివాడు లోక్సభ సభ్యుడు 1962 నుండి 1967 వరకు రెండవ బీహార్ గవర్నర్ 1948 నుండి 1952 వ్యక్తిగత వివరాలు 29 ఆగస్టు 1880 వాని హైదరాబాద్ రాష్ట్రం మరణము 26 జనవరి 1968 వయస్సు 20 సంవత్సరాలు రాజకీయ పార్టీ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఇతర జాతీయ పదవులు భారత జాతీయ కాంగ్రెస్ జీవిత భాగస్వామి యమునా భాయ్ వివాహము 1898 మరణము 1925 సంతానము నలుగురు కళాశాల మూవీస్ కాలేజీ బిఏ 1902 కలకత్తా యూనివర్సిటీ ఎల్ఎల్బి 1907 వృత్తి రచయిత రాజకీయ నాయకుడు స్వాతంత్ర సమరయోధులు పురస్కారాలు పద్మ విభూషణ్ 1968 బాలగంగాధర్ తిలక్ మరణం అనంతరం మహాత్మా గాంధీ నాయకత్వాన్ని అంగీకరించేందుకు ఆ అనే తన సహచరులను ఒప్పించాడు అంతమాత్రాన ఆయన గుడ్డిగా విధేయత చూపలేదు కాంగ్రెస్ లికా ఫత్ ఉద్యమంలోకి దిగడాన్ని ఆయన తిరస్కరించాడు జాతీయ ప్రయోజనాలను పణంగా పెట్టి ముస్లింలను అధికంగా ఆకర్షించడానికి హెచ్చరించాడు మైనార్టీ కి ఉత్తమ రక్షణ మెజార్టీ యొక్క సద్భావన కాబట్టి ఆయన తన విమర్శాత్మక సామర్థ్యాలను భావోద్వేగం ద్వారా అస్పష్టం చేయడానికి ఎప్పుడు అనుభవించలేదు మహాత్మా గాంధీ ఆయన ప్రశాంతమైన సత్కారాన్ని మెచ్చుకున్నాడు ఆయనపై నమ్మకం ఉంచాడు తరచుగా ఆయన సలహాను కోరేవాడు సుభాష్ చంద్రబోస్ జతీంద్ర మోహన్ సేన్గుప్త మధ్య వివాదాలను మధ్యవర్తిత్వం చేయడానికి ఆయనను ఎంపిక చేశారు ఆయన విచ్ఛిన్నకారి కాదు విధ్వంసకుడు కాదు విడిపోవడం కాక కలిసి ఉండడాన్ని నమ్మేవాడు జీవిత చరిత్ర తొలినాళ్ల జీవితం నేపథ్యం బాపూజీ అనే 1880 ఆగస్టు 20న మహారాష్ట్ర యావత్ మల్ జిల్లాలోని వానిలో సంస్కృత పండితుల కుటుంబంలో జన్మించినాడు ఆయన తండ్రి శ్రీహరి అనే పండితుడు తల్లి రుక్మాబాయి రోహిణి బాపూజీ అనే వారి నలుగురు కుమారులలో రెండోవాడు ఆయన దేశస్థ బ్రాహ్మణ కుటుంబీకుడు ఆయన పూర్వీకులు తెలంగాణకు చెందిన తెలుగు మాట్లాడే ప్రాంతం అన్నం వారి నుండి వచ్చారని చెబుతారు వారి ఇంటి పేరు అన్నవర్ కావచ్చు అది తరువాత ఆ అనేగా మారిందని భావిస్తారు ఆయన చిన్నతనంలోనే వేదాధ్యయనాలలో నిమగ్నమై త్వరలోనే గొప్ప సంస్కృతక పండితుడిగా ఎదిగాడు. ఆయన 1902లో నాగపూర్ లోని మోరి కళాశాల నుండి బిజెపి చేసి 1907 లో అమరావతిలోని కాశీ బాబు ప్రైవేట్ స్కూల్లో ఉపాధ్యాయుడుగా పనిచేశాడు 1907 లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి న్యాయ పట్టా పొందాడు తరువాత 19 యావత్ మల్ లోని బార్ లో చేరాడు అక్కడ ఆయన ఒక లాభదాయకమైన ప్రాక్టీసును నిర్మించాడు ఆయన నెలలో రెండు వారాలు కోర్టులకు హాజరయ్యేవాడు మిగిలిన సమయంలో ప్రజాసేవలో మునిగేవాడు ఆయన 1910 లో హరి కిషోర్ పత్రికకు రాశాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాసినందుకు విచారణకు గురయ్యాడు ఒక సంవత్సరం పాటు న్యాయవాద వృత్తిని చేపట్టడానికి ఆయనకు ఉన్న సనత్తు రద్దు చేశారు 1911 లో బాలగంగాధర్ తిలక్ విధాలలో ప్రచారం చేసినప్పుడు ఆయనతో పాటు ఆ అనే కూడా తిరిగాడు తిలక్ అనేకు రాజకీయ గురువు అనే రాజకీయాలు తిలక్ భావజాలానికి అన్వయం రాజకీయ జీవితం సామాజిక జీవితం 1918 లో ఆమె హోం రూల్ లీగ్ లో చేరాడు 1918 లోనే అతను విఆర్వోత్సవంలో లోకమత్ పత్రికను స్థాపించాడు తరువాత దానిని 1952 లో జవహర్లాల్ నెహ్రూ దర్జా స్వాధీనం చేసుకున్నాడు 1921లో అతను విదర్భ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు శాసన ఉల్లంఘన ఉద్యమంలో చేరాడు బ్రిటిష్ ప్రభుత్వం అతని న్యాయవాద వృత్తిని రద్దు చేసింది దాంతో అతని న్యాయవాద వృత్తి అర్ధాంతరంగా ముగిసింది 1922 జనవరి 1న పండిత్ మోతిలాల్ నెహ్రూ చిత్రాంజందాస్ స్వతంత్ర పార్టీ వరాహద్ యూనిట్కు అధ్యక్షుడు అయ్యాడు 1923లో ఆ అనే సెంట్రల్ ప్రాన్సిస్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు 1923లో ఆయన విదర్భ చిత్యాసంఘానిస్తాపించాడు 1924లో ఆ అనే కాంగ్రెస్ కమిటీ సభ్యుడుగా కాంగ్రెస్ లో చేరారు 1928లో గ్వాలియర్ సమావేశంలో మహారాష్ట్ర సాహిత్య సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు యావత్ మాల్లో న్యూ ఇంగ్లీష్ హై స్కూల్ స్థాపించాడు 1928 1929లో ఆ అనే నెహ్రూ కమిటీ కార్యదర్శిగా ఉన్నాడు 1928 ఆగస్టు 10 నెహ్రూ కమిటీ నివేదిక భారతదేశపు రాజ్యాంగానికి ప్రతిపాదిక కొత్త ఆధిపత్య హోదాను వివరించే ఒక మెమోరండం దీనిని మోతిలాల్ నెహ్రూ అధ్యక్షతన ఆయన కుమారుడు జవహర్లాల్ నెహ్రూ కార్యదర్శిగా వ్యవహరించే ఆల్ పార్టీస్ కాన్ఫరెన్స్ కమిటీ తయారు చేసింది ఈ కమిటీలో మరో తొమ్మిది మంది సభ్యులు ఉన్నారు తుది నివేదికపై మోతిలాల్ నెహ్రూ ఆలీ ఇమామ్ తేజ్ బహదూర్ శాస్త్ర మాధవ్ శ్రీహరి అనే మంగల్ సింగ్ కురేసి సుభాష్ చంద్రబోస్ జి ఆర్ ప్రధాన్ సంతకం చేశారు ఫయాజ్ ఖురేషి కొన్ని సిఫార్సులతో విభేదించాడు, 28,4,1930, రోజున మహాత్మా గాంధీ ఉప్పు సత్యాగ్రహానికి సంఘీభావం అని శాసనసభకు రాజీనామా చేసి 1930 రోజున ప్రసాద్ వెలుపల ఉన్న అడవిలో జరిగిన అడవి సత్యాగ్రమ్లో పాల్గొన్నారు అక్కడ అతను తన సహచరులతో సహా అరెస్టు అయ్యాడు అటవీ ఉత్పత్తుల దొంగతనం కేసులో అతను దోషిగా నిర్ధారించబడి 6 నెలల పాటు జైలు శిక్ష అనుభవించాడు ఈ సంఘటన తర్వాత అతని లోక నాయక్ అని పిలిచేవారు 1930 నుండి 1942 వరకు అతను క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు 1931లో అతను కాంగ్రెస్ వారికి ఇన్ కమిటీ సభ్యుడిగా నియమితులు అయ్యాడు 1933లో అతను భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు అయ్యాడు 1938లో ఆ అనే తిలక్ మహారాష్ట్ర విద్యాపీఠానికి వైస్ ఛాన్సర్గా నియమితులు అయ్యాడు 1941లో అతను లిన్ లిగుతో ఆధ్వర్యంలో వైస్రాయ్ కౌన్సిల్లో సభ్యుడుగా అన్యమితులయ్యాడు ఓవర్సీస్ ఇండియన్ అండ్ కామన్వెల్ సంబంధాల పోర్టు పోలియోకు ఇన్చార్జిగా ఉన్నాడు 1942లో మహాత్మా గాంధీ ఆమరణ నిరాహారదీక్షకు మద్దతుగా అనే సర్ హోమిమూడి ఎన్.ఆర్ సర్కార్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇతరులు వైస్రాయ్ కౌన్సిల్ పదవికి రాజీనామా చేశారు 1943 నుండి 1947 వరకు ఆ అనే శ్రీలంకకు భారత హై కమిషనర్ గా ఉన్నాడు 1948లో భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి రాజ్యాంగ సభ సమావేశమైనప్పుడు మధ్యభారత రాచరిక రాష్ట్రాలు లోకు నాయక్ ఆనేని రాజ్యాంగ సభలో తమ ప్రతినిధిగా నామినేట్ చేశారు 1948లో జయరాం దాస్ దవలత్రామ్ తరువాత ఆమె బీహార్ గవర్నర్ అయ్యాడు పాట్నాలోని అతి ముఖ్యమైన రహదారులలో ఒకటి లుక్కు నాయక్ అనే పేరు మీద ఉంది 1952లో గవర్నర్ గా ఉన్నప్పుడు ఆ అనే వెన్నుముక అక్షయ వ్యాధితో తీవ్ర అనారోగ్యానికి గురై పూర్తిగా మంచం పట్టాడు చాలా నెలలు ప్లాస్టర్ వేయాల్సి వచ్చింది ఆయనను పాట్నా నుండి పూణేలోని సదాశివ్ పేతురుని తన బావమరిది ఇంటికి తరలించారు ఆయన కోలుకోవడానికి నాలుగు సంవత్సరాల పైగా పట్టింది ఈ మంచాన పడిన స్థితిలో కూడా ఆయన పూనాలు వాజపా యజ్ఞం చేశాడు ఆయన అనారోగ్యంతో ఉన్న సమయంలో రాష్ట్రాల మొదటి పునరు వ్యవస్థీకరణ కోసం ఫజల్ అలీ కమిషన్ను నియమించారు 1954లో ఆ అనే మంచం పట్టినప్పటికీ విదర్భకు రాష్ట్ర హోదా కోసం మేము రండం అని మెమోరండంను కమిషన్కు సమర్పించాడు ఇది విదర్భకు రాష్ట్ర హోదా కోసం చాలా వివరంగా వివరించింది భారత యూనియన్లు రాష్ట్ర హోదా కోసం దాని చారిత్రక భౌగోళిక సామాజిక రాజకీయ ఆర్థిక వాదనను ఎత్తి చూపించి ఫజల్ అలీ కమిషన్ విధర్మ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది ఈ సిఫార్సులో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆమోదించింది అయితే, 1,11,1956, నా రాష్ట్రాల ఏర్పాటు ప్రకటించినప్పుడు విదర్భను సృష్టించలేదు ఇది ప్రజా ఆందోళనకు దారితీసింది దీనికి ఆమె బ్రిడ్జ్ లాల్ బియాని నాయకత్వం వహించాడు వీరు నాగ్ విదర్భ ఆందోళన్ సమితిని ఏర్పాటు చేశారు తన దీర్ఘకాలిక అనారోగ్యం నుండి కోల్కున్న తర్వాత ఆ అనే 1959లో నాగపూర్ పార్లమెంటరీ స్థానానికి రెండవ లోకసభకు

లోకనాయక్ బాపూజీ
మాధవ్ శ్రీహరి ఆనే




లోక్‌సభ సభ్యుడు

జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ టికెట్ పై గెలిచాడు అయితే 1962 సార్వత్రిక ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ టికెట్ పై పోటీ చేయడానికి నిరాకరించి నాగపూర్ విదర్భ ఆందోళన్ సమితి అభ్యర్థిగా పోటీ చేసి నాగపూర్ పార్లమెంటు స్థానాన్ని, 1,31,740, ఓట్లతో గెలుచుకున్నాడు 1959 నుండి 1962 వరకు లోకు నాయక్ అనే మూడవ లోకసభ సభ్యుడుగా ఉన్నాడు 1967లో ఆయన నాగపూర్ స్థానంలో ఎన్ఆర్డిఓ గారి కాంగ్రెస్ చేతిలో, 1,29,736, ఓట్లతో ఓడిపోయారు ఆ తరువాత ఈ భర్తన్ సిపిఐ, 97,767, ఓట్లతో ఆ అనే, 54,049, ఓట్లతో ఓడిపోయాడు అటవీ సత్యాగ్రహం దేశంలోని ఇతర ప్రాంతాల మాదిరిగానే బేరాలు కూడా అటవీ చట్టాన్ని ఉల్లంఘించారు మారేశ్వర్ వాసుదేవ్ అభ్యన్కర్ వామన్ రావు జోషిలను అరెస్టు చేశారు 1930 జూలై 10న బాపూజీ అనే అటవీ సత్యాగ్రహంను ప్రారంభించడానికి నాయకత్వం వహించాడు స్వచ్ఛంద సేవకుల బృందంతో కలిసి అతను యావత్మల్లోని ప్రసాద్ వద్ద ఉన్న రిజర్వు అడవులలో గడ్డిని కోసి అరెస్టు అయ్యాడు సెక్షన్ 379 కింద అతనిపై దొంగతనం నేరం మోపబడి దోషిగా నిర్ధారించబడింది అదే సమయంలో బేరార్ లోని ఇతర నాయకులు బ్రీజాల్ బిరియాని గూళి పట్టువర్ధన్ సోమన్ లను కూడా అరెస్ట్ చేశారు దీనితో సిపి అండ్ బేరార్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో సత్యాగ్రహం వ్యాపించడం ప్రారంభమైంది గౌండ్ ఇతర ఆదివాసి గిరిజనులు కూడా వేలాదిమంది సత్యాగ్రహంలో పాల్గొన్నారు ఆ నే ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాడు ఆ తర్వాత అతని లోక్ నాయక్ అని పిలుస్తారు ఆయన జనవరి 26 1968 రోజున సాయంత్రం తిరిగివ్రమైన గుండెపోటుతో మరణించినాడు అవార్డులు 26 జనవరి 1968 ఆయన మరణించిన రోజున ఆయనకు పద్మ విభూషణ్ పురస్కారం లభించింది, 1973లో బాలగంగాధర్ తిలక్ సంస్కృత జీవిత చరిత్ర అయిన శృతిలయ శోర్నవ 971 సంస్కృతిక సాహిత్య అకాడమీ అవార్డుతో మరణ అనంతరం గౌరవించబడ్డాది, కుటుంబం బాపూజీ అనే 1898లో యమునా భాయ్ ని వివాహం చేసుకున్నాడు వారికి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు మరణించింది పెద్ద కుమారుడు దత్తాత్రేయ జిల్లా న్యాయమూర్తిగా పనిచేశాడు మహారాష్ట్ర శాసనసభ కార్యదర్శిగా పదవి విరమణ చేశాడు ఆయన చిన్న కుమారుడు గణేష్ జంషెడ్పూర్ లోని తీసుకోలో డైరెక్టర్ పర్సనల్గా పదవి విరమణ చేశాడు ఆయన మనవడు శ్రీహరి అనే మహారాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ గా పనిచేశాడు రెండవ మనుమడు మహేష్ అనే సినిమా పోగ్రఫీ ఉత్తమ సినిమా ట్రూ కాఫీగా స్వదేశ్ చిత్రానికి రాష్ట్రపతి అవార్డు అందుకున్నాడు ఈరోజు మాధవ్ శ్రీహరి అనే గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్యన్న గారి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి నిరంతర ప్రజా సేవకుడు మీ కర్నాటి

# ఐమాక్స్ లైటు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం ఆగస్టు, 30** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో శ్రీశ్రీ బీరప్ప స్వామి ఆలయం మరియు శ్రీశ్రీ మహంకాళి మాత ఆలయం మరియు శ్రీశ్రీ సౌదమ్మ మాత ఆలయ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గారి సహకారంతో ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైటు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గాళ్ళ లాజర్, ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రోళ రాములు ముదిరాజ్, శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పోతర్ల తిరుపతయ్య యాదవ్, సీనియర్ నాయకులు గడగూటి జంగయ్య ముదిరాజ్, మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికూడా రాకేష్ ముదిరాజ్, మహేశ్వరం గ్రామ వార్డ్ ఇన్చార్జులు గడగూటి మహేందర్ ముదిరాజ్, కాకి మల్లేష్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు ముచింతల శ్రీను కురుమ, గ్రామ పెద్దలు పోల్కం కిష్టయ్య, పోల్కం



బాలయ్య, గాజుల శ్రీను, కట్నం బీరప్ప, జోరాల అచ్చయ్య, పుల్కం శ్రీశైలం, ఆశగారి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# జాదు గోపాల్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

Jadugopal Mukherjee



Jadugopal Mukherjee on floor of his home at Ranchi, 1960

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు జాదు గోపాల్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 18 సెప్టెంబర్ 1886 రోజున మరణము 30 ఆగస్టు 1976 ఒక బెంగాలీ భారతీయ విప్లవకారుడు ఈయన జతింద్రనాథ్ ముఖర్జీ లేదా బాశు జీతిన్ వారసుడిగా గాంధీ ఉద్యమాన్ని తమ ఆంక్షల పరాకాష్టగా గుర్తించి అంగీకరించేలా జుగాంతర్ సభ్యులకు నాయకత్వం వహించాడు పుట్టింది 18 సెప్టెంబర్ 1886 తమ్లిక్ బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము 30 ఆగస్టు 1976 వయస్సు 89 సంవత్సరములు వృత్తి స్వాతంత్ర సమరయోధుడు సంస్థలు జుగాంతర్ హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ ఉద్యమం భారత స్వాతంత్ర ఉద్యమం బాల్యం జాదు గోపాల్ లేదా జాదు, పశ్చిమబెంగాల్లోని రూపా నారాయణ నది ఒడ్డున ఉన్న మేదిని పూర్ జిల్లాలోని తమిళ కులో జన్మించాడు అక్కడ అతని తండ్రి కిషోరీలాల్ న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ ఖయాల్ గాయకుడిగా పేరు పొందారు వారి కుటుంబం ఉత్తర కలకత్తాలోని బెనియాటోల నుండి వచ్చింది జాదు తల్లి భుజం మోహిని వైష్ణవ కుటుంబానికి చెందినవారు మరియు తన పిల్లలతో భక్తి స్ఫూర్తిని నింపారు జాదు తమ్ముడు అమెరికాలో స్థిరపడి ప్రఖ్యాత దేశాలలో ప్రఖ్యాత రచయిత మరియు సాంస్కృతిక పండితుడు ధన్ గోపాల్ ముఖర్జీగా పేర్కొన్నారు కలకత్తాలోని డఫ్ స్కూలులో ఉన్నత తరగతి విద్యార్థిగా జాదు తన ఉపాధ్యాయులలో ఒకరి ప్రేరణతో దేశభక్తితో ఆలోచించడం నేర్చుకున్నాడు అతను 1905లో కలకత్తా అనుష పార్టీలో సభ్యులు అయ్యాడు దాని శారీరక సంస్కృతికి మరియు దేశ విభజన నేపథ్యంలో అక్కడి రాజకీయ వాతావరణానికి ఆకర్షితుడు అయ్యాడు 1906లో భాజ్జు జతిన్ రాయల్ బెంగాల్ పులితో ఒంటరిగా చేసిన పోరాటం తనను తన స్నేహితులను ఎంతగానో ఉత్తేజపరిచిందని తాను ఒక విరోచిత యుగానికి చెందిన వాడిన అనే భావన కలిగిందని అతను తన ఆత్మ కథలు వ్రాసుకున్నాడు 1908లో ఎఫ్ఏ పరీక్ష తర్వాత జాదు కలకత్తా మెడికల్ కాలేజీలో చేరాడు పెరుగుతున్న దేశభక్తిని దానిని అణిచివేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పరిశీలించడం విశ్లేషించడం ఇష్టపడే జాదు కొద్దిమంది సన్నిహిత మిత్రులకి పరిమితమై ఒంటరిగా ఉండటానికి ఇష్టపడ్డాడు మొదటి ప్రపంచ యుద్ధం 1913 దామోదర్ వరదల సమయంలో జరిగిన సహాయక చర్య వల్ల జాదు బాషు జతిన్ కు మరియు అతని ముఖ్య అనుచరులకు దగ్గర అయ్యాడు రాబోయే యుద్ధంలో సాయుధ తెలుగుబాటును నిర్వహించడం కోసం ప్రాంతీయ విభాగాలను పటిష్టం చేయడంలో నిమగ్నమై ఉన్న జతిన్ ఉత్తర భారతదేశానికి రాష్ బిహారీ బోస్ను బాధ్యుడిగా నియమించాడు జతిన్తో నరేన్ బట్టచార్యకు ఉన్న సాంఘిహిత్యం పట్ల అసూయతో ఉన్నప్పటికీ ప్రధానంగా కాలిఫోర్నియాలోని తారక్నాథ్ దాస్తో జర్మనీలోని రవీంద్రనాథ్ చతోపాధ్యాయతో బాహ్య సంబంధాలను పెంపొందించి బాధ్యతను జాదు స్వీకరించాడు ఇండో జర్మన్ ప్రణాళిక విఫలం అవడం 1915 లో బాజు జతిన్ ఆకస్మిత మరణంతో జతిన్ కు నమ్మకమైన కుడి చేతివాటమైన అతులు కృష్ణ ఘోష్ తాత్కాలిక నిరాశలో కూరుకుపోవడాన్ని గమనించి జాదు అతని స్థానంలోకి వచ్చి విప్లవకారులను చెల్లాచెదురు కావాలని ఆదేశించాడు జాదు లేని సమయంలో 1917 లో తన అరెస్టు వరకు భూపేంద్ర కుమార్ దత్త నాయకత్వాన్ని కొనసాగించాడు పరారీలో ఉన్న నాయకుడు ఇంటికి తిరిగి వచ్చాడు అస్సాం బర్మా మరియు టికెట్ భూటాన్ సరిహద్దులోని కొండ అడవులలో దాక్కునప్పుడు సామ్రాజ్యవాదులపై విప్లవకారుల కార్యకలాపాల ప్రభావం గురించి మరియు మొదటి ప్రపంచ యుద్ధం ముగింపులో రవ్లట్ చట్టంతో రాజ్యాంగ సంస్కరణ ల విషయంలో సాధ్యమయ్యే రాయితీ గురించిన విషయాన్ని జాదుపు తెలియచేశారు 1921లో స్వదేశానికి తిరిగి వచ్చిన జాదు వైద్య డిగ్రీ పరీక్ష రాయడానికి ప్రత్యేక అనుమతి పొంది 1922లో రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత సాధించాడు గాంధీ మొదటి వైఫల్యం తరువాత వారి ప్రారంభ ఒప్పందం ప్రకారం జుగాంతర్ సభ్యులు దేశ బంధు చిత్తరంజన్ దాస్ మరియు సత్యేంద్ర చంద్ర మిత్రుల నాయకత్వంలో ప్రత్యామ్ మాయ స్వరాజ్ ఉద్యమాన్ని ఏర్పాటు చేయడానికి పనిచేశాడు వారు 1923 సెప్టెంబర్ 9న భాషు జతిన్ ఆత్మార్పణ ఎనిమిదవ వార్షికోత్సవాన్ని బెంగాల్ నుండి పంజాబ్ వరకు జరుపుకోవడం ద్వారా తమ కొత్త కార్యక్రమాన్ని ప్రకటించాడు లాల్ హర్ దయాల్ నుండి సందేశం అందుకున్న తర్వాత పండిత్ రాంప్రసాద్ బిస్మిల్ అలహాబాద్ వెళ్ళాడు అక్కడ అతను 1923 శీతాకాలంలో డాక్టర్ జాదూపాల్ ముఖర్జీ మరియు సచింద్రనాథ్ సన్యాల్ సహాయంతో హిందుస్థాన్ రిపబ్లికం అసోసియేషన్ రాజ్యాంగాన్ని రూపొందించాడు మీ ఇద్దరు విప్లవకారులు బెంగాల్ కు చెందిన రెండు సమస్త యొక్క ప్రాథమిక పేరు మరియు లక్ష్యాలు అలహాబాద్ లో ఒక పసుపు కాగితంపై టైప్ చేయబడ్డాయి దీంతో అప్రమత్తమైన బ్రిటిష్ అధికారులు వెంటనే తీవ్రవాదులను అరెస్టు చేశారు మొదటిసారిగా అరిష్టైన జాదును రాష్ట్ర ఖైదీల నిబంధనల కింద నాలుగు సంవత్సరాలు నిర్వహించారు విడుదలైన ఆయనను బెంగాల్ నుండి బహిష్కరించారు రాంచీలో స్థిరపడి ఆయన క్షయ వ్యాధి చికిత్సలు అద్భుతమైన ఖ్యాతిని సంపాదించాడు ఆయన 1934లో అమీయా రాని చౌదరిని వివాహం చేసుకొని ఇద్దరు కుమారులను కన్నారు ఈ సమయంలో ఆయన జుగాంతర్ మరియు అనుశీలన తీవ్రవాదులను ఏకం చేసి స్వల్ప కాలానికి సమాఖ్య సంఘమును సృష్టించడంలో విజయం సాధించాడు సుభాష్ చంద్రబోస్ మరియు జుగాంతర్ నాయకులు తమ సామర్థ్యం పట్ల ఉదాసీనంగా ఉన్నారని సాకుతో అనుశీలం సభ్యులు ఈ విలీనానికి ముగింపు పలికారు 1938లో జాదూ చొరవ తీసుకొని జుగంతర్ కాంగ్రెస్ నుండి వేరుగా ఒక ప్రత్యేక పార్టీగా ఉనికిలో ఉండదని గాంధీకి పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటించారు క్విట్ ఇండియా ఉద్యమాన్ని నిర్వహించడంలో గాంధీకి సహాయం చేసినందుకు 1942లో మళ్లీ అరెస్టు చేయబడిన ఆయన రెండు సంవత్సరాల తరువాత విడుదలయ్యారు సంపూర్ణ స్వాతంత్రం మరియు భారతదేశ విభజన వంటి కీలకమైన అంశాలపై కాంగ్రెస్ రాజీతో ఆయన విభేదించి 1947లో రాజీనామా చేశారు ఆయన 1976లో మ రణించాడు గోపాల్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ ఓఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని కర్నాటి అందరి సేవకుడు


మహాన్ న్యూస్

# కన్నయ్య లాల్ దత్త గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు కన్నయ్యలాల్ దత్త గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 30 ఆగస్టు 1888 రోజున జన్మించినాడు మరణము 10 నవంబర్ 1908 జుగాంతర్ గ్రూపునకు చెందిన భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఒక భారతీయ జాతీయ వాది అతను పశ్చిమబెంగాల్లోని చందనగర్ లో జన్మించినాడు అతను సత్యేంద్రనాథ్ బూస్ట్ తో పాటు 31 ఆగస్టు 1908 నా అలీపూర్ సెంట్రల్ జైల్లోని జైలు ఆసుపత్రిలో బ్రిటిష్ వారి అప్రూవల్ అయిన నరేంద్రనాథ్ భూస్వామి హత్యకు బ్రిటిష్ వారిచే దోషులుగా నిర్ధారించబడ్డాడు అది సంవత్సరం నవంబర్లో అతనికి మరణశిక్ష అమలు చేయబడింది పుట్టింది 30 ఆగస్టు 1888 రోజున చందర్ నగర్ ఫ్రెంచ్ ఇండియా ప్రస్తుతం చందానగర్ హుగ్లీ పశ్చిమబెంగాల్ భారతదేశం మరణము 10 నవంబర్ 1908 వయస్సు 20 సంవత్సరములు కలకత్తా బెంగాల్ ప్రెసి డెన్సి బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం కోల్కత్త పశ్చిమ బెంగాల్ భారతదేశం గుర్తులు విప్లవకారుడు స్వాతంత్ర సమరయోధుడు సమస్త జుగాంతర్ బాల్యం కన్నైలాల్ దత్త పశ్చిమబెంగాల్లోని చందన్ నగర్ లో ఒక నేత కార్మికుల తంతి కుటుంబంలో జన్మించినాడు అతని తండ్రి తుని లాల్ దత్త బొంబాయిలో అకౌంటెంట్గా పనిచేశాడు తన ప్రాథమిక పాఠశాల విద్యను బొంబాయిలోని దీర్ఘం ఆర్యన్ ఎడ్యుకేషన్ సొసైటీ స్కూలులో ప్రారంభించాడు ఆ తరువాత అతను చందనగర్ కు తిరిగి వచ్చి అక్కడి డు యు ప్లెక్స్ కాలేజీలో చేరాడు 1908 లో అతను కలకత్తా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న హుగ్లీ మూసిన్ కాలేజీ నుంచి బిఏ పరీక్ష రాశాడు విప్లవాత్మక కార్యక్రమాలు తన ప్రారంభ కళాశాల రోజుల్లో కనైలాల్ సారు చంద్రరాయును కలిశారు బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల సమయం లో విప్లవ ఉద్యమంలో చేరడానికి ఆయన అతనికి స్ఫూర్తినిచ్చాడు 1905 బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమంలో కనే దత్త చందానగర్ గ్రూప్ నుండి ముందు వరసలో ఉన్నాడు అతను శిష్యంద్ర ఘోష్ నాయకత్వంలోని గూండోల్ పారా విప్లవ గ్రూపులో కూడా సన్నిహిత సంబంధాన్ని పెంచుకున్నాడు 1908 లో అతను కోల్కత్తాకు వెళ్లి కోల్కత్తా కేంద్రంగా పనిచేస్తున్న జగన్ అనే విప్లవ గ్రూప్ లో చేరాడు కలకత్తాలోని అనుశీలన సమితిలో అతనికి హేమచంద్ర కనుగొ శిక్షణ ఇచ్చి మార్గ నిర్దేశం చేశాడు కింగ్స్ ఫోర్ట్ హత్యాయత్నం కింగ్ స్ఫోర్ట్ ను చంపే లక్ష్యంతో ముజఫర్పూర్ బాంబు దాడి 30 ఏప్రిల్ 1908 లో జరిగిన కేవలం రెండు రోజుల తర్వాత, 2 మే 1908 రోజున బెంగాల్లో పోలీసులు దాడి చేసి పలువురు విప్లవకారులను అరెస్ట్ చేశారు 33 మంది విప్లవకారులపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం చేస్తున్నారని అభియోగాలు మోప పడ్డాయి ఈ వ్యక్తులలో ఒకరైన కనైలాల్ దత్త కూడా, 2 మే 1908 రోజున అరెస్టు చేయబడి అలీపూర్ జైలులో నిర్బంధించబడ్డాడు 1908 మే 2, న కలకత్తాలోని 32 మంది మురారి హుక్కుర్ రోడ్డులోని ఒక ప్రాంగణం పై పోలీసులు దాడి చేశారు అక్కడ ఒక బాంబుల తయారీ కేంద్రంతో పాటు పెద్ద మొత్తంలో ఆయుధాలు భారీ పరిణామంతో మందు గుండు సామాగ్రి బాంబులు డేటునేటర్లు మరియు ఇతర పనిముట్లను కనుగొన్నారు వారు విప్లవ సాహిత్యాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు బెంగాల్ మరియు బీహార్ అంతటా వివిధ ప్రదేశాలలో ఈ దాడులు జరుపుతూనే ఉన్నాయి మరియు మరిన్ని అరెస్టులు కొనసాగుతూనే ఉన్నాయి. అరబిందో గోష్ నరేంద్ర కుమార్ ఇందు భూషణ్ రాయ్ మరియు అనేకమంది ఇతరులు అరెస్టు చేయబడ్డారు ఈ సమయంలో నిర్బంధంలో ఉన్న నరేంద్రనాథ్ గోస్వామి నరేంద్రనాథ్ సేవ్ అని కూడా పిలుస్తారు బ్రిటిష్ వారికి అప్రూవల్ గా మారి పోలీసులకు చాలామంది పేర్లను వెల్లడించడం ప్రారంభించాడు ఇది మరిన్ని అరెస్టులకు దారి తీసింది గోస్వామి చందర్ నగర్ సమీపంలోని శ్రీరాంపూర్ లో నివసించేవారు విప్లవకారుల ప్రణాళికలు కార్యకర్తలని ఆయనకు తెలుసు రుజువు కావాలి సాక్షుల భువనలో హాజరైన ఆయన తన మాజీ సహచరుల పేర్లను ప్రస్తావిస్తూ వారిలో చాలామందిని ఇరికించడం ప్రారంభించాడు 1908లో చందర్ నగర్ స్టేషన్లో గవర్నర్ రైలు పేల్చి వేయడానికి ప్రయత్నించిన ఘటనలో శాంతి ఘోష్ ఉల్లాస్కర్ దత్తల పేర్లను ప్రస్తావించారు మేయర్ ఇంటిపై జరిగిన బాంబుదారి గురించి ప్రస్తావిస్తూ చందానగర్ విప్లవకారుల సంస్థ నాయకుడైన చారు చంద్రరాయి పేరును పేర్కొన్నారు మరియు జూన్ 24న విప్లవ కార్యకర్తలు సంబంధం ఉన్న అరబిందో సుభాష్ చంద్ర మూలిక్ల పేర్లను ప్రస్తావించారు ఒక కుట్ర పన్నబడింది హేమచంద్ర కనుగొ నాయకత్వంలో భార్యను ఘోష్ అలీపూర్ సెంట్రల్ జైలు నుండి తప్పించుకోవడానికి అలాగే గోస్వామిని వదిలించుకోవడానికి ఒక పథకాన్ని రూపొందించాడు ఖైదీల తరపున వాదిస్తున్న బారిష్టర్ హిట్ల అయిన బిసి రాయి మనుషులు మరియు ఆయుధాలతో సహాయం చేస్తానని ముందుకు వచ్చాడు ఆయుధాల ఏర్పాటు కోసం బీసీ రాయిని కలవమని భారీ జైలు నుండి చందర్ నగర్ కు చెందిన సుగాంద్ను జీవన్ రాయి ప్రియో శంకర్ రాయి మరియు వసంత బెనర్జీలకు లేఖలు రాశాడు జైలు వార్డెన్లపై విసరడానికి సీసా యాసిడ్ మరియు తాళాల నఖలు చేయడానికి మైనం పంపమని అతను శిరీష్ చంద్రబోస్ కు కూడా రాశాడు 10 ఆదివారం ఆగస్టు 23న హేమచంద్ర కనుగొ అభ్యర్థన మేరకు సుగాంద్ను జీవన్ రాయి ఒక రివాల్వర్ను జైలులోకి రహస్యంగా తీసుకువచ్చారు పరుసటి రోజు ఏం కనుగో భూస్వామిని చంపమని ఆదేశిస్తూ దానిని సత్యేంద్రనాథ్కు ఇచ్చారు ఆ సమయంలో సత్యేంద్రనాథ్ జైలు ఆసుపత్రిలో చేర్చాడు రుజువు అనంతరం అతను అంత పెద్ద రివాల్వర్ను ఉపయోగించలేనని చెప్పి దానిని తిరిగి చేశాడు ఆదివారం ఆగస్టు 30వ తేదీన శిరీష్ ద్వారా బారిన్కు మరో రివాల్వర్ లు లోడ్ చేయబడి అందాయి రంగం సిద్ధమైంది ప్రెసిడెంట్ జైలులోని ద్రోహికి ప్రతీకారం తీర్చుకునే సమయం వచ్చింది నరేంద్రనాథ్ను ఉద్దేశపూర్వకంగా ఇతర ఖైదీల నుండి వేరుగా ఉంచి అలిపూర్ సెంట్రల్ జైలులోని యూరోపియన్ వార్డులో నిర్బంధించారు 1908 ఆగస్టు 31న హాయిన్స్ అని యూరోపియన్ ఖైదీల పర్యవేక్షకుడు నరేంద్రనాథ్ ను ఆ వార్డు నుండి జైలు ఆసుపత్రికి తీసుకువచ్చాడు నరేంద్రనాథ్ అప్పటికే జైలు ఆసుపత్రిలో రోగులుగా ఉన్న కన్నెలాల్ దత్త మరియు సత్యేంద్రనాథ్ బోస్ అనే ఇద్దరు తోటి ఖైదీలను ఆసుపత్రిలో కలవడానికి ముందే ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తుంది కానీ మరియు సత్తేంద్ర రహస్యంగా రెండు రివాల్వలను నగర్ కు చెందిన శిరీష్ చంద్రఘోష్ మోతిలాల్ రాయి సహాయంతో ఆ రివాల్వర్లను జైలులోకి అక్రమంగా తరలించారు 11మంది ఈ ఖైదీలలో రెండవ వ్యక్తి నరేంద్రనాథ్ ను సంప్రదించినట్లు తెలుస్తుంది అతను కూడా ఒక వాంగ్మూల్యం ఇవ్వాలనుకున్నట్లు నటించాడు మరియు అతని సందర్శన నిజానికి ఈ వాంగూల్యాన్ని పొందడానికి అయితే నరేంద్రనాథ్ను దెబ్బ కొట్టేంత దగ్గరకు తీసుకురావడానికి ఇది ఒక కుట్రలో భాగమని స్పష్టమవుతుంది ఎందుకంటే ఆసుపత్రి రెండవ అంతస్తుకు దారి తీసే మెట్ల పై భాగంలో ఉన్న ల్యాండింగ్ పై నరేంద్రనాథ్ వచ్చిన వెంటనే ఈ ఇద్దరు

కనైలాల్ దత్తా

కానైలాల్ దత్



ఖైదీలు రెండు రివర్ వార్లతో అతనిపై కాల్పులు జరిపినట్లు తెలుస్తుంది ఖైదీల పర్యవేక్షకుడు హైన్స్ వారిలో ఒకరిని అరెస్టు చేయడానికి ప్రయత్నించగా అతని మనికట్టులో బుల్లెట్ తగిలింది నరేంద్రనాథ్కు అనేక బుల్లెట్లు తగిలిన ప్రాణాపాయం కలగలేదు మరియు అతను మెట్ల పై నుండి ఆసుపత్రి ఆవరణ నుండి బయటకు గేటు వైపు ఉన్న ఒక సందు గుండా పారిపోయాడు దత్త అతని వెంబడించి వీపుపై కాల్చి చంపాడు ఆ తరువాత లింటన్ అనే యూరోపియన్ ఖైదీ అతని పట్టుకున్నాడు కలకత్తా పోలీస్ కమిషనర్ నుండి కలకత్తాలోని బెంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ఉద్దేశించిన 31 ఆగస్టు 1908 నాటి లేఖ నంబర్ 1876 సి నుండి సంగ్రహించబడింది రెండు రివాల్వర్లను ఆఫీసుకు తీసుకువచ్చి పరీక్షించగా చిన్నదాని ఎగ్జిట్ వన్ చాంబర్లు నాలుగు ఖాళీ తూటాలు ఉండగా పెద్దదాన్ని ఎగ్జిబిట్ 11 ఛాంబర్ లో 5 ఖాళీ తూటాలు మరియు ఒక లోడ్ చేసిన తూటా ఉన్నాయి అందువల్ల మొత్తం తొమ్మిది షాట్లు కాల్చబడ్డాయని మనం ఊహించవచ్చు నాలుగు తూటాలు దొరికాయి రెండు డిస్పెన్సరీలు లోపల ఒకటి డిస్పెన్సరీ కి కొంచెం బయట మరియు ఒకటి నరేంద్ర మృతదేహం నుండి వెలికి తీశారు వైద్య ఆధారాల ప్రకారం నరేంద్ర మరణానికి కారణమైన తూటా ఇది అని తెలుస్తుంది అది వీపు పై భాగంలోకి చచ్చిపోయి వెన్నుపామును తెంచి ముందు వైపు రొమ్ము లోకి దాదాపు పూర్తిగా చుచ్చుకుపోయింది కానీ అలా చేయడానికి ముందే దాని శక్తిని కోల్పోయి రొమ్ము చర్మం ఇరుక్కుపోయింది ఎగ్జిబిట్ 7 ఈ తూట కెప్టెన్ ఢిల్లీ సీల్ చేసిన గాజు సీసాలో ఉంది ఈ తూటాను పరీక్షించగా అది రెండు రివాల్వలలో పెద్దదాని ఎగ్జిట్ 11 నుండి కాల్చబడిందని తేలింది లింటన్ సాక్ష్యం ప్రకారం ఆ రివాల్వర్ను కన్నయ్య ఉపయోగించాడు అందువల్ల ప్రాణాంతకమైన కాల్పును కనైలాల్ దత్త జరిపాడు ఈరోజు కనైలాల్ దత్త గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య పోరు కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

## స్వర్గస్తులు సినీ నటి కళాభారతి జమున గారి జయంతి శుభాకాంక్షలు ఘన నివాళులు కర్నాటి మనోహర్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు సినీ నటి కళాభారతి చెమును గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం కళాభారతి జమున గారి జననము 30 ఆగస్టు 1936 రోజున జన్మించినారు మరణము 27 జనవరి 2023 తెలుగు సినిమా రంగంలో ప్రముఖ కథానాయకగా ఎన్టీ రామారావు అక్కినేని నాగేశ్వరరావు కాంతారావు కృష్ణ జగ్గయ్య శోభన్ బాబు కృష్ణంరాజు హరినాథ్ గార్లతో నటించింది జననము 30 తారీకు ఆగస్టు 1936 జనవరి ఈమె పేరు జానాబాయి హంపి కర్ణాటకలో జన్మించినారు మరణము 27 జనవరి 20 23 అప్పటి వయస్సు 86 సంవత్సరములు మరణ స్థలము హైదరాబాద్ నివాస ప్రాంతం హైదరాబాద్ ఇతర పేర్లు జమున రమణారావు వృత్తి సినీనటి మతం హిందూ భర్త రమణారావు 1965లో వివాహము 2014లో వారి మరణము వీరి సంతానం వంశీ జూలూరి కుమారుడు స్రవంతి రావు కుమార్తె తల్లితండ్రులు నిప్పని శ్రీనివాసరావు కౌసల్యాదేవి వ్యక్తిగత జీవితం 1965లో జూలూరి రమణారావు ను వివాహం చేసుకున్నారు జమున ఆయన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జూలాజి ప్రొఫెసర్ గా పనిచేశారు 2014 నవంబర్ 10వ తేదీన గుండెపోటుతో మరణించినాడు ఆయన వారి కుమారులు వంశీకృష్ణ కూతురు స్రవంతి ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్నారు అవార్డులు, 1968 ఉత్తమ సహాయ నటిగా ఫిలింఫేర్ అవార్డు మిలన్, 1964 ఉత్తమ సహాయ నటిగా ఫిలింఫేర్ అవార్డు మూగమనసులు, 2008 ఎన్టీఆర్ జాతీయ పురస్కారం, 2021 సెప్టెంబర్ 17న హైదరాబాదులోని జెఆర్సి కన్వెన్షన్ హాల్లో జరిగిన సాక్షి మీడియా 2019 2020 ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమంలో జీవిత సాఫల్య పురస్కారం అందుకుంది, మరణము 89 ఏళ్ల వయసులో జమున వృద్ధాప్త సంబంధిత వ్యాధులతో బాధపడుతూ 2023 జనవరి 27న హైదరాబాద్లోని స్వగృహంలో సూది శ్వాస విడిచారు నేడు జమున గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని నాయకుడు మీ కర్నాటి

## తక్కల్లపెల్లి లో డెంగ్యూ పై అవగాహన



**జగిత్యాల కథలాపూర్ మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** కథలాపూర్ మండలం తక్కల్లపెల్లి గ్రామంలో డెంగ్యూ నివారణ పై ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు నీరు నిల్వ లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రతి మంగళ శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు జ్వరంతో బాధపడేవారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకోవాలని కోరారు కార్యక్రమంలో సిహెచ్ఓ టి వేణుగోపాల్ ఏఎన్ఎం రజిత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత దేశమే లక్ష్యం

దేశ యువతుల కలలు భూమిని దాటి అంతరిక్షంలోకి దూసుకుపోతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మిషన్ శక్తిశాట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది ఆశావహ బాలికలను భారత్ ఏకం చేస్తుండటం గర్వంగా ఉందన్నారు. ఈ చారిత్రక కార్యక్రమం 108 దేశాలకు చెందిన 12,000 మంది విద్యార్థినులకు ఉపగ్రహ సాంకేతికతలో నైపుణ్యం సాధించడానికి, అంతరిక్ష ఆవిష్కరణలలో కొత్త సరిహద్దులను ఆవిష్కరించడానికి అవకాశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఆదివారం ప్రసారమైన 137వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్లో ప్రధాని మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "దేశ ఆర్థిక వ్యవస్థలో మహిళల పాత్ర పెరుగుతోంది. పీఎం స్వనిధి స్కీమ్ లక్షలాది మంది మహిళలకు ఊతమిస్తోంది. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు లక్షలాది మహిళలు నగరాలు, పట్టణాల వీధుల్లో తమ పనులతో బిజీగా ఉంటారు. కొందరు కూరగాయలు, కొందరు పండ్లు అమ్ముతారు. కొందరు టీ స్టాల్స్ నిర్వహిస్తారు. మరికొందరు పువ్వులు, దీపాలు, పూజా సామగ్రి అమ్ముతారు. చాలాసార్లు కొద్దిపాటి పెట్టుబడి కొరత వారి వ్యాపారాన్ని ముందుకు సాగకుండా అడ్డుకుంటుంది. కానీ ఇప్పుడు లక్షలాది మంది తల్లులు, సోదరీమణులు పీఎం స్వనిధి పథకం ద్వారా కొత్త బలాన్ని పొందుతున్నారు. చిన్న, వీధి వ్యాపారులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తీసుకొచ్చిన 'పీఎం స్వనిధి' పథకం లబ్ధిదారులలో దాదాపు 46 శాతం మంది మహిళలే ఉన్నారు. అంటే దేశవ్యాప్తంగా సుమారు 35 లక్షల మంది మహిళలు ఈ పథకం ద్వారా తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటున్నారు. అందుకు ఉత్తర్ప్రదేశ్లోని గాజియాబాద్కు చెందిన బబితా శర్మ చక్కని ఉదాహరణ. బబిత గతంలో పూజా సామగ్రిని విక్రయించే ఒక చిన్న స్టాల్ను ఏర్పాటు చేశారు. పీఎం స్వనిధి పథకం ద్వారా ఆమెకు ఆర్థిక సహాయం లభించింది."

**విదేశాల్లోనూ త్రివర్ణపతాకం రెపరెపలాడింది : మోదీ**

దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న దేశభక్తి స్ఫూర్తిని 'మన్ కీ బాత్'లో మోదీ హైలైట్ చేశారు. హర్‌ఘర్ తిరంగా ప్రచారం విజయవంతమవ్వడంతో ఆగస్టు నెల ప్రత్యేకంగా నిలిచిందని తెలిపారు. "జాతీయ చేనేత దినోత్సవం, క్విట్ ఇండియా ఉద్యమ వార్షికోత్సవం కారణంగా ఆగస్టు నెల చాలా ప్రత్యేకంగా మారింది. స్వాతంత్ర్య దినోత్సవం, జాతీయ అంతరిక్ష దినోత్సవం వంటి సందర్భాలు ప్రతి పౌరుడిలో గర్వాన్ని నింపాయి.

# పాంగ్ర గ్రామంలో డాక్టర్ సాహిత్య పితమహుడు అన్నాభౌ సాఠే వేడుకలు.

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు.** నిర్మల్ జిల్లా కుబీర్ మండలం లోని పాంగ్ర గ్రామంలో ఘనంగా సాహిత్య పితామహుడు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో ముధోల్ అన్నాభౌ సాఠే కమిటీ అధ్యక్షులు పాంగ్ర గ్రామ సర్పంచ్ నామత్కర్ దిగంబర్ సర్పంచ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. సర్పంచ్ దిగంబర్ మాట్లాడుతూ మహారాష్ట్ర లోని సాంగ్లీ జిల్లా, వాలు బాయి,తుకారాం దంపతులకులకు పుట్టిన దళిత సామాజిక మేధావి అన్నాభౌ సాఠే అని, ఏ అజాది ఝూటి హై, దేశ్ కి జనతా భూకీ హై అనే నినాదం తో 20 వేల మందితో నిరసన వ్యక్తం చేశారు, రష్యా లో ఛత్రపతి శివాజీ మహారాజ్ చరిత్రను తన పోవడేలా ద్వారా వినిపించారు అని గుర్తు చేశారు.. ముంబై, గోవా విముక్తి కోసం పోరాటం చేసిన మహనీయులు అని అయన ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు పాటిస్తూ ఆరోగ్యకర సమాజానికి నిర్మాణం చెయ్యాలని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ దిగంబర్ పటేల్, బాబారావు పటేల్, ఉపసర్పంచ్ గణేష్ పటేల్, బాలాజిపటేల్, అశోక్ పటేల్, ఆనంద్రావు పటేల్, సత్యనారాయణ పటేల్, గోపాల్ పటేల్, పూలాజీ పటేల్,



దేవిదాస్ పటల్, దిగంబర్ పటేల్, మురళి పటేల్, విట్టల్ పటేల్ సర్పంచ్ మహేందర్ , సర్పంచ్ , సౌన సర్పంచ్ లక్ష్మణ్, రాందాస్ పటేల్,యువతీ యువకులు పాల్గొన్నారు..

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

